కొన్ని నిమిషాల తరువాత, తండ్రి తన కొడుకుని ఇంకోసారి "ఇది ఏమిటి"? అని అడిగాడు.

కొడుకు, నాన్న, నేను ఇప్పుడే మీకు "ఇది కాకి" అని చెప్పాను.

కొద్ది సేపటికి తరువాత తండ్రి మళ్ళీ తన కొడుకుని 3వ సారి అడిగాడు "ఇది ఏమిటి?"

ఈ సారి కొడుకు తన తండ్రితో మందలించినట్లు కోపముతో చిరాకు పడుతూ "ఇది కాకి, కాకి, కాకి" అని చెప్పాడు.

కొడుకు తన తండ్రిపై ఇలా అరిచాడు. మీరు ఇదే ప్రశ్నను మళ్ళీ మళ్ళీ ఎందుకు అడుగుతన్నారు, నేను మీకు చాలా సార్లు చెప్పినప్పటికీ "ఇది కాకి" అని, మీరు అర్థం చేసుకోలేకపోతున్నారు?

కొద్ది సేపటి తరువాత తండ్రి తన గదికి వెళ్ళి, పాత పడిపోయిన డైరీతో తిరిగి వచ్చాడు, తన కొడుకు పుట్టినప్పటి నుండి అతను దానిని వ్రాయడం మొదలుపెట్టాడు. ఒక పేజీ తెరిచినప్పుడు, అతడు తన కొడుకుని ఆ పేజీని చదవమని కోరాడు.

కొడుకు చదివినప్పుడు, ఈ విధంగా డైరీలో వ్రాయబడి ఉంది.

"ఈ రోజు నా కొడుకుకి 3 సంవత్సరాల వయస్సు. నాతో సోఫాలో కూర్చున్నాడు. ఒక కాకి కిటికీ మీద కూర్చొని ఉంది. ఇది ఏమిటని నా కొడుకు నన్ను 25 సార్లు అడిగాడు, నేను నా కొడుకుకి 25 సార్లు కాకి అని చెప్పాను. ప్రతి సారీ నా కొడుకు నన్ను అదే ప్రశ్నను 25 సార్లు అడిగిన ప్రతిసారీ నేను ప్రేమతో కౌగిలించుకున్నాను.

నా పసిబిడ్డ పట్ల నాకు అప్యాయత అనిపించింది. చిన్న పిల్లవాడు అతనిని 25 సార్లు సమాధానం ఇవ్వడంతో తండ్రికి ఎలాంటి చిరాకు కలగలేదు. మరియు ఈ రోజు తండ్రి తన కొడుకుని అదే ప్రశ్నను కేవలం 3 సార్లు అడిగినప్పుడు కొడుకు చిరాకు మరియు కోపంగా ఉన్నాడు.

ఈ రోజు నుండి గట్టిగా చెప్పండి, "నేను నా తల్లిదండ్రులను ఎప్పటికీ సంతోషంగా చూడాలనుకుంటున్నాను. నేను చిన్నపిల్లగా ఉన్నప్పుటి నుండి వారు నన్ను చూసుకున్నారు.

తల్లిదండ్రుల ప్రేమ అనేది నిజంగా నిస్వార్థంగా క్షమించే ఏకైక ప్రేమ మనం తల్లిదండ్రులు అయ్యేవరకు మనకు ఎప్పుడు తల్లిదండ్రుల ప్రేమ తెలియదు.

మన తల్లిదండ్రుల కంటే భూమిపై ఎవ్వరూ మనల్ని ఎక్కువగా ప్రేమించలేరు.

# చెప్పుడు మాటలు

- అనీష్ నెల్లూరి

అన్నవరం అనే గ్రామంలో రాము, సోము అనే ఇద్దరు మంచి స్నేహితులు ఉండేవారు. ఇరుగు పొరుగు ఇళ్ళలో ఉండటం వలన కలిసి మెలిసి ఆడుకోవడం, చదువుకోవడం చేసేవారు. రాము, సోము ఆ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుకునేవారు. రాము చదువులో, ఆటలలో చాలా చురుకు. సోముకు అన్నింటిలో రాము సహాయం చేసేవాడు. వారిని తరగతిలో ఉపాధ్యాయురాలు ఎప్పుడూ పొగుడుతూ అందరూ విద్యార్థులు వీళ్ళలాగా ఉండాలని చెప్పేవారు.

అదే తరగతిలో ఉన్న చందుకు రాము, సోము స్నేహంగా ఉండటం నచ్చలేదు. ఎలాగైనా వారి స్నేహాన్ని చెడగొట్టాలని అనుకున్నాడు. ఆ సాయంత్రం అందరూ తరగతి బయట చెట్టుక్రింద ఆడుకుంటుండగా, సోము మంచినీళ్ళ కోసం లోపలకి వెళ్ళాడు. తన బాటిల్లో నీళ్ళు అయిపోవడం వలన రాము పుస్తకాల సంచిలో ఉన్న బాటిల్లో నీళ్ళు త్రాగాడు.

బయటకు వచ్చి రాముకి తన బాటిల్లో నీళ్ళు త్రాగిన విషయం చెప్పాడు. రాము సరే అన్నాడు.

ఇదంతా గమనించిన చందు ఎవరు చూడకుండా లోపలికి వెళ్ళి రాము పుస్తకాల సంచిలో పుస్తకాలు చింపి మరియు బాటిల్ మూతని తీసి వేసాడు. పుస్తకాల సంచి అంతా పుస్తకాలతో సహా తడిచిపోయింది.

పిల్లలంతా లోపలకి వచ్చారు. రాము తన పుస్తకాల సంచి చూసి చాలా బాధపడ్డాడు. చందు మాత్రం రాముతో సోము పుస్తకాల సంచిలో బాటిల్‌ను మూత పెట్టకుండా పెట్టడమే కాకుండా, పుస్తకాలను చింపడం తను స్వయంగా చూసానని చెప్పాడు. అంతే కాకుండా, రాము తెలివికలవాడు అవడం వలన సోముకు అసూయ అని అందుకే పుస్తకాలు చించాడని కూడ చెప్పాడు చందు. రాము, చందు మాటలని నమ్మాడు. చివరగా రాము మాత్రమే తన పుస్తకాల సంచి తాకడం మరియు చందు స్వయంగా చూసానని చెప్పడం వలన సోము మీద కోపంతో మాట్లాడటం మానేసాడు. సోము నిజం చెప్పడానికి ప్రయత్నించినా రాము వినలేదు.

కొన్ని రోజుల తరువాత చందు తన తోటి విద్యార్థితో, రాము, సోమల గురించి చెప్పాడు. ఎంతో గొప్పగా వాళ్ళ స్నేహాన్ని పాడు చేయడానికి నేనే చాడీలు చెప్పాననీ అనడం రాము విన్నాడు. చందు చెప్పుడు మాటలు విని సోమును దూరం పెట్టానని చాలా బాధపడ్డాడు.

వెంటనే వెళ్ళి సోముకు క్షమాపణ చెప్పాడు. అప్పటి నుంచి ఎంతో స్నేహంగా మెలిగాడు.

**నీతి : చెప్పుడు మాటలు వినరాదు. వినినా దానిలో నిజా నిజాలు తెలుసుకోవాలి.**

# ELA (AMAZING)

- Nikhil

Chapter 1

A man named Jake went to an vending machine near walmart. Jake is the present. He payed for a pepsi. Then the screen

Chapter 2

Said wait I'm giving something you would like. So he waited. then it gave time machine. Then he said Yay first he did was to to the future.

Chanpter 3

Then it zapped. His favorite thing was he is driving an McLaren pl and it is for free and he owned it and did n't drive it before. He drove it, he had some entertainment. Then drove mile he then zapped the time machine. and took the Mclarn pl too! and the went to the past.

Chapter 4

He went to the 1st Century. There he saw Dinosauras. Then he saw stegosouras. Then he drove. 217 miles per hour but the dino was faster goodluck. he had an nitro and used it.

Chapter 5

He discovered and then he took McLaren and Zapped. The invention time machine! and he went to the vending machine. The 1st question he asked the vending machine was "are you an time machine"? and it said "yes". After that he went home and took 10 minutes rest. After that he.

Chapter 6

Wake up he read a book. Then somehow a man named Steve got to know that Jake traveled 250 million year ago. and 15000 in the future. From that day on Steve and Jake were best friends. Jake got an gold medal, gold trophy and every day he got 1,00,000 diamond bucks, golden bucks, normal bucks, and 50,00,000 costly cars.

The End

## Grand Sponsor



Dr. Preeti & Dr. Ajay Varanasi

# How Can Students Utilize Resources, Such as Mentorship And Technology.

**Ishitha Panguluri**
Founder of My First Mentor International
https://myfirstmentor.org

A factor that plays into success in academics, is getting the right educational resources such as mentorship, academic advising- this is one thing that is lacking a lot in communities of schools.

Being a student, it would be in your best interest to succeed in the academic atmosphere of your journey. Being one of 3,000-4,000 students in my high school, most of us have the same drive and passion to seek higher academia, and sometimes we are not provided the equal resources to pursue higher academic endeavors. Being in high school, I have always had my moments where I ask my guidance counselor questions about college, and my classes. One thing I noticed is how generalized some responses will be when asking questions as such. What I am really infatuated with from mentorship is that it is peer to peer (not as stressful), and it is more personalized to what you need. Especially when your mentor has gone through the same situations and scenarios, it gives you more confidence to proceed. Around 15%-30% of these students are those with a neurodivergence, and schools may not be able to fund or find programs for these students and their education

Neurodivergence is the umbrella term for those with ADD, ADHD, Dyslexia, Autism, Downs Syndrome, and so forth. This shows the inclusivity of the variations of learning differences that I see with the students at school. As I compare the learning resources I get as a student and the resources these neurodivergent students get, I can see how much the factors in this academia can differ. We are living in a time of increased neurodiversity and awareness about ADHD, Dyslexia, Autism, and other neurological states. In fact, one in eight people are considered neurodiverse but fewer than 50 percent know it.

With this number of students that are diagnosed with a neurodivergence, resources are not sufficient for them to succeed in school. I have been having the struggle of finding the adequate amount of resources of quality for me to explore different opportunities in my education.

This is not a problem only in my high school, this is a global conflict that is occurring all around the world. This inequity of resources is a problem for the students of this generation, and the generations thereafter. The stigma puts a restriction on these students from pursuing higher academic endeavors. That was when I decided to establish a non-profit organization, My First Mentor. To provide a common platform for students with various abilities and challenges, I have initiated My First Mentor, a non-profit organization, so that students can find appropriate information from a right mentor. Specifically neurodivergence students, because of the very few resources and programs that are designed for their needs. This student-led organization (by student, for student) will help build leadership, and youth advocacy for all students who want to immerse themselves in service to the community.

Mentorship is an important resource in terms of needing assistance with academic advising and career tools. For some, these tools are not made accessible to all students and their communities. Those who are diagnosed with a neurodivergence may not be receiving the adequate

amount of information needed to look into finding a career or going to college. I was able to develop the model so that this mentorship program, and the other tools offered in the organization are accessible for all students, regardless of race, religion, financial status, etc. In this growing society of such diversity of groups and people, I learned that it is important to keep an open-mind, and build an inclusive environment.

Mentorship is something that is not utilized enough, and this program shows how important advice and guidance is to decision making. The program is set to have a variety of options for mentorship, such as sports, career, classes, academics, extracurriculars, and more. What makes this program stand out is the fact that this is also very inclusive to all students from Autism, Down Syndrome, ADD, ADHD, Anxiety, and other learning differences.

Moving forward, I have been working on a program called Mentor in Tech, where students are able to get more exposure to the different aspects that are related to coding, programming, game design/ modeling, and cryptocurrency. Being a young female in technology (in STEM overall), it is integral to bring the generation and all the students into this community of strong, determined leaders, and young innovators, because STEM in the future. Empowering others to learn about what it has to offer is only the beginning of a revolution. Therefore, I encourage those who can help in creating a change to be a first mentor to someone in need. Join My First Mentor, and together, let's create a movement in education.

## గౌరీ పంచాంగము

దివారాత్రి ప్రయాణములను 8చే భాగించగా వచ్చిన లబ్దము దివ రాత్రులు ముహూర్తకాలంబగును.

### దివా ముహూర్తములు

| | ఆది | సోమ | మంగ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఉద్యోగ | అమృ | రోగం | విషం | ఉద్యో | రోగం | విషం |
| 2 | లాభం | విషం | ఉద్యో | అమృ | విషం | జ్వరం | అమృ |
| 3 | విషం | ఉద్యోగ | జ్వరం | శుభం | జ్వరం | అమృ | జ్వరం |
| 4 | అమృ | లాభం | లాభం | ఉద్యో | లాభం | కలహం | ఉద్యో |
| 5 | శుభం | జ్వరం | అమృ | రోగం | అమృ | లాభం | శుభం |
| 6 | ధనం | అమృ | ఉద్యో | శుభం | విషం | సుజం | లాభం |
| 7 | అమృ | లాభం | విషం | ధనం | విషం | ధనం | ధనం |
| 8 | విషం | ధనం | లాభం | అమృ | జ్వరం | అమృ | లాభం |

### రాత్రి ముహూర్తములు

| | ఆది | సోమ | మంగ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| 1 | శుభం | రోగం | జ్వరం | లాభం | సుఖం | అమృ | విషం |
| 2 | అమృ | లాభం | ఉద్యో | రోగం | రోగం | జ్వరం | ఉద్యో |
| 3 | జ్వరం | ఉద్యో | కలహం | విషం | కలహం | కలహం | శుభం |
| 4 | రోగం | ధనం | లాభం | ఉద్యో | లాభం | లాభం | అమృ |
| 5 | కలహం | రోగం | రోగం | శుభం | ఉద్యో | శుభం | కలహం |
| 6 | లాభం | అమృ | లాభం | లాభం | జ్వరం | ధనం | రోగం |
| 7 | ఉద్యో | విషం | ఉద్యో | ధనం | లాభం | అమృ | అమృ |
| 8 | రోగం | జ్వరం | ధనం | లాభం | ఉద్యో | విషం | లాభం |

# పట్నం చదువు

- నీలిమ నెల్లూరి

అప్పుడే చిన్నగా తెలవారుతుంది. ఆరుబయట మంచం మీద పడుకుని ఉన్న చంద్రంకు గుడిలో నుండి మైకులో సుప్రభాతం వినిపిస్తుంది. ప్రక్క వీధిలో నున్న నర్సయ్య తాతగారు, ఆవులను తోలుకెళుతున్నారు కాబోలు. ఆవు దూడ మెడలోని గజ్జెల శబ్ధం మంచంకు దగ్గరగా అవుతూ ఉంది. ప్రక్క మంచాల మీద ఉన్న అందరూ ప్రక్కలు సర్దుకుని లోపలకి వెళ్ళడం తెలుస్తుంది కానీ చంద్రంకు మంచం దిగాలని అనిపించడం లేదు.

చంద్రం 10వ తరగతి పాసై ఒక నెల పూర్తయింది. ఆడుతూ, పాడుతూ అదే ఊరిలో చదువుకున్న చంద్రంతో, సిటీకి పంపించడానికి ప్రయత్నిస్తున్నామని అమ్మ, నాన్న చెప్పడంతో గుండెల్లో గుబులు మొదలయింది. చంద్రం పార్వతమ్మ, శివయ్య గార్ల ఏకైక కొడుకు. చాలా అల్లారు ముద్దుగా పెంచుకున్నారు. వాళ్ళు మధ్యతరగతి కుటుంబం, వ్యవసాయం మీద ఆధారపడటంతో చంద్రం అయినా బాగా చదువుకొని పట్నంలో ఉద్యోగం తెచ్చుకొని సుఖపడాలని వారి కోరిక.

నాలుగు సంవత్సరాలుగా అతివృష్టి, అనావృష్టిలతో పంట చేతికి రాక చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. చంద్రం చాలా తెలివిగలవాడు, వారి ఇంటి విషయంలో అవగాహన కలవాడు. అందుకే పట్నం వెళ్ళి చదవాలంటే అయ్యే ఖర్చు గురించి ఆలోచనలతో అతనికి చాలా ఆందోళనగా ఉంది. తల్లిదండ్రులకు ఎలా వివరించాలో అర్ధం కాలేదు. ఆర్థిక ఇబ్బందులే కాకుండా పట్నం వాతావరణం గురించి తన స్నేహితుడు చెప్పిన మాటలు కూడా అతనిని మరింత ఆలోచనలో పెట్టాయి.

చంద్రంతో పాటు చదివిన రాజు పోయిన సంవత్సరం పట్నంలో హాస్టల్‌లో చేరాడు. ఎంతో ఉత్సాహంతో వెళ్ళిన వాడు దసరా సెలవలకు ఇంటికి వచ్చాడు. చూడటానికి వెళ్ళిన చంద్రంకు వాడి మొహంలో విచారం స్పష్టంగా తెలిసింది. ఇద్దరూ నడుచుకుంటూ వెళ్ళి గుడి బయట ఉన్న అరుగు మీద కూర్చున్నారు. చిన్నగా మాటలలో పెట్టి విషయస్త్రం అడిగాడు చంద్రం. రాజు చెప్పిన మాటలు చాలా ఆశ్చర్యం కలిగించాయి. నాలుగు గంటలకు అలారం మోత, వార్డన్ గట్టిగా అరవడం, పిల్లల పరుగులు. బాత్‌రూంల కోసం, కునుకుపాట్లు పడుతూ ఒక గంట చదువు, చల్ల నీటితో మరియు నిండా లేని బకెట్ వాటర్‌తో స్నానం, పరుగులతో లైన్‌లో నిల్చోవడం అల్పాహారం కోసం సాయంత్రం వరకు బ్రేక్ ఇవ్వని తరగతులు చిన్న విరామం తరువాత మరలా చదువు రాత్రి గం॥ 9-00 వరకు పెట్టని భోజనం, 11.00 గంటలకు నిద్ర. క్రమశిక్షణ పేరుతో రోజును పరుగుపెట్టించడం పల్లె జీవితానికి అలవాటు పడిన రాజుకు చాలా కష్టంగా ఉంది. కోడి కూతతో లేవడం, అమ్మ ఆప్యాయంగా లేపడం, చెరువుకు నీళ్ళు తీసుకురావడానికి వెళ్ళి, వేప పుల్ల నోట్లో పెట్టుకొని ఒక మైలు దూరం స్నేహితులతో కబుర్లు చెప్పుకుంటూ, కాలకృత్యాలు తీర్చుకొని, చెరువులో ఈతకొట్టుకొని వచ్చి, చిక్కని పాలు త్రాగి హోమ్ వర్క్ చేసికొని, వేడి నీళ్ళతో స్నానం చేసి అమ్మ పెట్టిన చద్దన్నం తిని, మధ్యాహ్నం ఇంటికి వచ్చి అన్నం తిన్న తరువాత మొదటి బెల్ వినిపించే వరకూ గోళీలు, చదరంగం ఆటలు ఆడి,

## Grand Sponsor



Smt. Neela and Dr. Ravikanth Vydyula

సాయంత్రం ఇంటికి వచ్చి అల్పాహారం, ఆటలు తరువాతనే చదువు. 9 గంటల కల్లా అందరం ఆరుబయట మంచాల మీద కబుర్లు చెప్పుకుంటూ నిద్రలోకి జారడం. ఈ జీవితం, పట్నం జీవితానికి ఎక్కడా పొంతన లేదని, ఇలా ఉండటం మనస్సుకు చాలా కష్టంగా ఉందని, యాంత్రిక జీవితానికి అలవాటు పడలేక పోతున్నానని చెప్పాడు రాజు. చంద్రంకు అందుకే అంత ఆలోచన పట్నం వెళ్ళాలంటే చదువులకు.

మంచం దిగిన చంద్రంకు లోపల అమ్మ, నాన్న మాటలు వినిపించాయి. రాజు రాత్రి చెప్పకుండా హాస్టల్ వదిలి వెళ్ళిపోయాడని వారికోసం పోలీసులు మరియు బంధువులు వెతుకుతున్నారని, చాలా ఆందోళనగా ఉన్నారని మాట్లాడుకుంటున్నారు. చంద్రంకు విషయం అర్థం అయ్యింది. పోటీ పేరుతో పట్నం చదువు రాజును ఇంకా భయభ్రాంతులకు గురిచేసిందని, ఇంటికి వచ్చి తలిదండ్రులను నిరాశపరచలేక వెళ్ళిపోయాడని అనుకున్నాడు. వెంటనే తన అమ్మ, నాన్నలకు విషయాన్ని వివరించాడు. వాళ్ళతో కలసి రాజు ఇంటికి వెళ్ళాడు. చంద్రంను చూసిన రాజు తల్లి భోరున ఏడ్చింది. తన బిడ్డకు మంచి స్నేహితుడవడం వలన రాజు ఎక్కడ ఉండటానికి అవకాశం ఉందో తెలుపమంది. చంద్రంకు ఆలోచన వచ్చింది. చిన్నప్పటి నుండి ఇద్దరూ దాగుడు మూతలు ఆడుకొనేటప్పుడు వాళ్ళ పెరడుకు ఆనుకొని ఉన్న సన్నజాజి పొదవెనుక విశాలమైన గోడ వెనుక రాజు ఎక్కువగా ఉండేవాడు. పొద చాలా చిక్కగా ఉండటం వలన ఎవరకూ కనిపించడు. చంద్రం పెరడు వెనక ఉన్న గోడ ఎక్కి చూసాడు. రాజు అక్కడ ప్రశాంతంగా నిద్ర పోతున్నాడు. చిన్నగా లేపి క్రిందకు తీసుకువచ్చాడు. అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రాత్రి ఇంటికి వచ్చిన రాజు, భయంతో అక్కడ దాక్కొని నిద్రపోవడం వలన ఎక్కడకో పారిపోయాడని అందరూ వెతికారు.

చంద్రం తన తల్లిదండ్రులను, రాజు తల్లిదండ్రులను కూర్చుపెట్టి పల్లె వాతావరణం, పట్నం వాతావరణం విడమర్చి చెప్పాడు. యాంత్రిక జీవనం పిల్లలకు ఎంతో మానసిక ఒత్తిడిని కలిగిస్తుందని, అదే ఊరిలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో చదివికూడా ప్రయోజకులం అవగలమని, వయస్సు పెరిగి, మానసిక పరిపక్వత వచ్చిన తరువాత ఇంకా పెద్ద చదువులకి వెళతామని మంచిగా వృద్ధిలోకి వచ్చి వారి పేర్లు నిలబెడుతామని హామీ ఇచ్చాడు. అర్థం చేసుకున్న తల్లిదండ్రులు వారి ఆలోచనలని సమర్థించారు. ఇంటర్ చదివి, తరువాత వారికి నచ్చిన కళాశాలను ఎంచుకొని స్థిరపడ్డారు రాజు, చంద్రం.

ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ఒత్తిడికి గురిచేయకుండా, వారి సామర్థ్యాలకు అణుగుణంగా ప్రోత్సహించడం వలన వారిని అలజడి, ఆందోళనలకు గురికాకుండా చూడుగలం.

## రాశి కూటములు చూచు వివరములు

స్త్రీ రాశికి పురుషరాశి (2-12) మృత్యువు 12-2 ఆయుష్యం (3-11) దుఃఖం 11-3 సుఖం) (4-20 ప్రీతి 10-4 విరోధము) (5-9 సౌభాగ్యము 9-5 వైధవ్యము) (6-8) కలహం 8-6 ప్రీతి) (7-7 శుభము) ఈ రీతిగా చూడవలెను.

## యోని కూటము నందలి వైరి వర్గ జంతువులు

(నక్క - లేడి), (పాము-ముంగిస), (సింహము-గజము), (కోతి-మేక), (గుఱ్ఱము-ఎనుబోతు), (గోవు-వ్యాఘ్రము), (పిల్లి-ఎలుక) ఇవి పరస్పర విరోధముగల జంతువులు

# ప్రశ్న

గాయత్రి రామక

అలారం కొట్టింది. ఏడు గంటలైంది. నాకు లేవాలనిపించలేదు. కానీ తప్పదు. ఇవ్వాళ వర్క్‌లో మీటింగ్స్. అన్ని ఇంపార్టెంట్, అన్ని అర్జెంటు. ప్రక్కన చూస్తే హరి లేడు. కింద ట్రెడ్మిల్ చప్పుడు వినపడుతుంది. అప్పుడే తను లేవడం, వర్కౌట్ అన్ని అయిపోతున్నాయి. గబ గబ బాత్రూంలోకి దూరాను నేను.

ఈవాళ మీటింగ్ కంపెనీలో లీడర్స్ తోటి. త్వరగా తయారయ్యాను. హరి కాఫీ త్రాగేశాడు. తాను ఎప్పుడు అంతే, ఏమి చెయ్యడు. అనుకొని నేను కాఫీ కలుపుకొని, తాగేసి, ఒక అరటి పండు తీసుకొని బయలుదేరాను. వర్క్‌లో మీటింగ్స్, టీంతో డిస్కషన్స్, మళ్లి మీటింగ్స్, టైం చూస్తే సాయంత్రము ఐదు అయ్యింది. లంచ్ చేయలేదు అన్న సంగతి గుర్తు కొచ్చింది. బ్రేక్ రూమ్‌లో ఒక కాఫీ త్రాగేసి, మళ్ళీ ఈ మెయిల్స్‌కి రిప్లై ఇచ్చేసి, రేపు మీటింగ్స్ చూసుకొని కార్ దగ్గర కొచ్చాను. ఇంటికి వెళ్తూ ఆలోచనల్లో పడిపోయాను.

పెళ్ళై రెండు ఏళ్ళు అయ్యింది. ఇంకా హరికి తాను, తనకి హరి అర్ధం కాలేదు. హరి కూడా చాలా బిజీ. ఎప్పుడు తన మీటింగ్స్, డెడ్ లైన్స్, అంతే. హరి ది ఒక లైఫ్ స్టైల్ అండ్ తన ది ఒకటి. ఇద్దరు చదువుకోడానికి అమెరికా వచ్చారు. ఇద్దరు బాగా కష్టపడి మాస్టర్స్ ముగించారు. మంచి ఉద్యోగాలు వచ్చాయి. హరి తనని చాలా సపోర్ట్ చేస్తాడు. తాను వర్క్‌లో బిజీగా ఉంటే, డిన్నర్ రెడీ చేస్తాడు. కానీ, రోజు హెల్ప్ చెయ్యడు. అదే తను ఎక్స్పెజ్ చేస్తుంది. వర్క్‌లో కూడా చాలా హెల్ప్ చేస్తాడు. విమెన్ ఎంపవర్మెంట్ అంటే హరికి చాలా ఇష్టం. ఆడవాళ్ళు ఎప్పుడు వర్క్ ఫోర్స్‌లో ఉండాలి అంటాడు. వాళ్ళ పిన్నమ్మగారు బాగా చదువుకున్నారు. కానీ ఇంట్లోనే ఉండి పోయారు. హరికి ఆడవాళ్ళు అంటే అమితమైన గౌరవం. ఎప్పుడు చిన్నచూపు చూడడు.

పెళ్లి కూడా తల్లితండ్రులు చూసి చేసిందే. పెద్దలు కుదిర్చిన పెళ్లి. ఎంతో గ్రాండ్‌గా జరిగింది. ఎంతో మంది వచ్చారు. జంట చూడ ముచ్చటగా వుందని తెగ మెచ్చుకున్నారు. కొత్త ట్రెండ్‌కి తగ్గట్టుగా ఐదు రోజుల పెళ్లి. మొదటి రోజు హరి, వాళ్ళ అమ్మ, నాన్న, వాళ్ళ బంధువులు వచ్చి, నిశ్చయం చేసుకున్నారు. వాళ్ళ కుటుంబానికి మా కుటుంబం చాలా నచ్చింది. జాతకాలూ బాగా కుదిరాయి. అమ్మ, నాన్న సంతోషానికి అవధుల్లేవు. తమ్ముడు వికాస్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం. వాడు, వాడి ఫ్రెండ్స్, ఇల్లంతా సందడి. నిశ్చితార్ధం అయ్యింది. పెళ్లి మంచి ఫంక్షన్ హాల్ హైదరాబాద్‌లో. పత్రికలూ అచ్చు వేశారు. నాన్నే ఇంట్లో పెద్ద. బాబాయ్, అత్తయ్య, పిన్ని, మామయ్య, వాళ్ల పిల్లలు, ఒకటే హడావిడి, సందడి. రెండో రోజు మెహిన్ది, సంగీత్. తెలుగు వాళ్ళకి ఆ పద్ధతి లేదు. కానీ కజిన్స్ అందరు పట్టు పట్టి చేశారు. అమ్మ, నాన్న, సరే అన్నారు. ఒకతే కూతురని. నానమ్మ, తాతయ్య కాదనలేదు. వాళ్ళు పాత తరం వాళ్ళు కానీ అన్ని కొత్త ఆలోచనలు. పరిస్థితులు బట్టి మారాలంటాడు తాతయ్య. నాన్నమ్మకి నలుగురు వస్తారని ఆశ. మూడోరోజు పెళ్లి కూతురుని చేసారు. హరిని పెళ్ళి కొడుకుని చేసారు. వాళ్ళింట్లో. హరి ఒక్కడే మగ పిల్లవాడు. కానీ కజిన్స్ చాలా మంది. వాళ్ళ బాబాయి కూతురు వచ్చింది. నన్ను పెళ్లికూతురుగా చూడడానికి. వదిన అంటూ మాట కలిపేసింది. తను కూడా ఇంజినీరింగ్ వికాస్ కాలేజి అని అప్పుడే తెలిసింది. ఇంకా వికాస్, వాడి ఫ్రెండ్స్‌కి అసలు మాటలేదు. అందరు కలిసి ఒకటే గోల. నాల్గవ రోజు పెళ్లి. అందరము ముందు రోజు రాత్రే కళ్యాణ మంటపానికి

బయలుదేరాము. పొద్దున్నే ఎనిమిదికి ముహూర్తం. పెళ్లి ఘనంగా జరిగింది. నా స్నేహితులు, హరి స్నేహితులు, బంధువులు, చుట్టాలు, నాన్న కొలీగ్స్, అమ్మ ఫ్రెండ్స్, ఆంటీలు, హరి తరపు వాళ్ళ రిసెప్షన్. అప్పటికి అమ్మకి టెన్షన్, నాన్నకి అలసట, వికాస్‌కి ఆత్రుత తగ్గి, బాగా ఎంజాయ్ చేసారు. నానమ్మ, తాతయ్య, అమ్మమ్మ, తాతయ్య కూడా అన్ని ఫంక్షన్లు దగ్గర ఉండి చూసారు. మరి మా ఇంట్లో మొదటిది కదా.

పెళ్ళి జరిగిన పది రోజులకు అమెరికా వచ్చేసాము. కొత్త కాపురం. ఎవరికీ వారే అని వున్నా, బాగానే ఉండింది. రాగానే హరి వర్క్‌లో చాలా బిజీ అయిపోయాడు. నేను కూడా వర్క్ క్యాచ్ అప్ చేయాలనీ ఎక్కువ టైం వర్క్ చేయడం స్టార్ట్ చేశాను. మొదట్లో వారానికి రెండు సార్లు లేట్‌గా రావడము నుండి మెల్లగా అది నాలుగు సార్లు అయ్యింది. ఇద్దరమూ ఇంటికి వచ్చేటప్పటికి ఏడూ దాటి పోయేది. డిన్నర్, మళ్ళీ వర్క్‌తో టైం అయిపోయేది. ప్రతి రోజు రొటీన్ అయి పోయింది. మెల్లగా మా మధ్యన దూరం పెరిగసాగింది. హరి మారాలని నేను, నేను మారాలని హరి ఎక్స్పెక్ట్ చేయడము మొదలయింది. ఏమీ గొడవల్లేవు కానీ అలాగని సంతోషంగా లేదు. ఏదో వెలితి...

ఆలోచనలతో ఇంటికి వచ్చేటప్పటికీ హరి కిచెన్‌లో ఏదో చేస్తున్నాడు. వాళ్ళ కొలీగ్ హామ్మస్ రెసిపీ ఇచ్చాడంట, అది ట్రై చేస్తున్నాడు. ఇద్దరం కాసేపు వర్క్ గురించి మాట్లాడి హ్యామస్‌తో పాటు కారట్స్ తినేసి, కొంచెం అన్నము, క్యాబేజీ కూరతో డిన్నర్ అయ్యిందనిపించాము. హరి చాల మంచివాడు అలాగని అన్ని పనుల్లో ముందుకి వచ్చేయడు. ఎవరి స్పేస్ వాళ్ళకి ఉండాలంటాడు. నేను హరి మీద ఆధారపడవచ్చా అన్న ప్రశ్న కలిగేది మదిలో.

ఆ రోజు రాత్రి తొమ్మిదిన్నర ప్రాంతంలో మా అత్తయ్య కూతురు, శారద ఫోన్ చేసింది. తాను నా కంటే ఏడేళ్ళు పెద్ద. ఎంబిబిఎస్, ఎండీ చేసి మంచి డాక్టర్ అని పేరు తెచ్చుకుంది. తనే ఒక ఆసుపత్రి కట్టుకొని ప్రాక్టీస్ చేస్తోంది. శారదా వాళ్ళ ఆయన డాక్టరే. ఇద్దరు అనురాగంగా ఉంటారని అమ్మ చెప్తుంది. ఇంతకీ కాల్ చేసింది ఎందుకంటే వాళ్ళ బాబుకి తొమ్మిది ఏళ్ళు వచ్చాయని, అందుకని ఉపనయనము చేస్తున్నామని, దాంతో పాటే వాళ్ళ అత్తయ్య, మామగారికి షష్టిపూర్తి అని, మే నెల 15కి ముహూర్తం పెట్టారని, నేనూ హరి తప్పక రావాలని మరీ మరీ చెప్పింది. వస్తాము అనే వరకు వదల్లేదు. హరికి విషయం చెపితే, టికెట్స్ చూస్తాలే అన్నాడు. మే 7వ బయలుదేరి 28వ వరకు ప్లాన్ చేసాడు. మూడు వారాలు సెలవు తీసుకోవాలని ప్లాన్.

మరుసటి రోజు, టికెట్స్ బుక్ చేసాడు హరి. లీవ్ కూడా అప్రూవ్ అయ్యింది. ఇద్దరికీ. ఇంకా వారమే ఉందనగా షాపింగ్ అంతా ముగించాము. హరి నాన్నకి ఐఫోన్ కొత్త మోడల్, వికాస్‌కి ఎయిర్ పాడ్స్, అమ్మకి మంచి పెర్ఫ్యూమ్ కొన్నాడు. నేను అత్తయ్యకి మంచి కంఫర్టర్, మామయ్యకి మంచి వాచ్ కొన్నాను. అత్తయ్యకి నా సెలక్షన్ చాలా నచ్చుతుంది. హరి వాళ్ళ కజిన్స్‌కి కూడా వాళ్ళ వయసుకి తగ్గట్టు కొన్నాము. ప్యాకింగ్ చేసేసాము.

ప్రయాణం రోజు ఎయిర్పోర్ట్‌లో అన్ని అయ్యి విమానం ఎక్కాము. మన వాళ్ళతోపాటు, వేరే దేశాల వాళ్ళు ఉన్నారు. విమానం ఎక్కి తరువాత, మా సీట్లో కూర్చున్నాము. ఒక జంట నన్ను ఆకర్షించింది. నా వయసే ఉంటుంది ఆవిడకి. ఇద్దరు పిల్లలు. ఒకడు చంటి వాడు. విమానం ఎగిరిన కాసేపటికి వాళ్ళ ఆయన నిద్దురపోయాడు. ఒక్కతే ఇద్దరినీ చూసుకుంది. చాల ఆశ్చర్యం వేసింది. కొంచెము ఆయన మీద కోపం వచ్చింది. హెల్ప్ చేయ వచ్చుకదా అని. తరువాత నేను నిద్రపోయి లేచి నప్పటికీ, ఆవిడ పడుకుంది. ఇద్దరినీ ఆయన చూసుకున్నాడు. అప్పుడు అర్థం అయ్యింది. నాకు. భార్య భర్తలన్న తరువాత బరువు బాధ్యతలని కలిసి పంచుకుంటారని. ఇద్దరు ఎవరి పని వాళ్ళు చేసినా

Grand Sponsor



Dr. Lakshmi & Sri. Naveen Kolli

కుటుంబ బాధ్యత ఇద్దరిది అని. ఆయన్ని నమ్మింది కాబట్టే తాను ప్రశాంతంగా నిద్ర పోయింది. ఆవిడ మీద గురి కాబట్టి అతను ప్రశాంతంగా పడుకోగలిగాడు.

హైదరాబాద్‌లో దిగ గానే అమ్మ, నాన్న, అత్తయ్య, మామయ్య, వికాస్ వచ్చారు. ప్లాన్ ఫస్ట్ అమ్మ వాళ్ళ ఇంటికి వెళ్లి, మూడు రోజుల తరువాత అత్తయ్య వాళ్ళింట్లో మకాం. అత్తయ్య, మామయ్య అమ్మ నాన్నని కూడా రమ్మన్నారు అప్పుడు. సరే అనే వరకు వదల్లేదు. మా ఇంట్లో హరికి నాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గడిచింది. అమ్మ ఎన్నో రకాల వంటలు చేసింది. నేను నానమ్మ, తాతయ్యల తోటి ఎన్నో కబుర్లు చెప్పాను. అమెరికా గురించి నా కంటే వాళ్ళకే ఎక్కువ తెలుసు. యూట్యూబ్‌లో చూస్తారట. టెక్నాలజీ అన్ని తరాలని కలుపుతోంది.

ఇంటి దగ్గర మిరపకాయ బజ్జి అంటే నాకెంతో ఇష్టం. వికాస్ ఎవరికీ తెలియకుండా ఒక నాలుగు బజ్జీలు తెచ్చాడు. చిన్నప్పుడు నేను వాడు చేసింది అదే. ఇద్దరం మేడ మీదికి వెళ్లి తిన్నాము. మరుసటి రోజు అత్తయ్య వాళ్ళింటికి వెళ్ళాము. అమ్మ, నాన్న, నాన్నమ్మ, తాతయ్య, వికాస్ కూడా వచ్చారు. వాళ్ళు మారేడుపల్లిలో ఉంటారు. ఒక ముప్పై నిమిషాలు ప్రయాణం మాకు. వెళ్లిన తరువాత భోజనాలు. మా అత్తయ్య అన్ని నాకిష్టమైనవే చేసింది. అందరు మాట్లాడుకుంటుండంగానే ఎందుకో తలనొప్పి, జ్వరం వచ్చాయి నాకు. ఫుడ్ పాయిజిన్ అయ్యిందని డాక్టర్ చెప్పాడు. హరి తాను చూసుకుంటాని చెప్పి అందరిని పడుకోమన్నాడు. తరువాతి మూడు రోజులు ఏమయ్యిందో తెలియలేదు. నాల్గవ రోజు కళ్ళు తెరిచాను. అమ్మ ఉంది పక్కన. అమ్మ నిద్దరపోకుండా తానే దగ్గర ఉండి చూసుకుంది. అమ్మ చూసి వెంటనే అత్తయ్య గారిని పిలిచింది. ఇద్దరు నెమ్మదిగా కూర్చోపెట్టి, వేడి వేడి కాఫీ ఇచ్చారు. నెమ్మదిగా లేచి స్నానం అవీ కానిచ్చాను. హాల్ లోకి రాగానే మామయ్య ఎలా ఉందని అడిగారు. బాగానే ఉందని తలా ఊపి కూర్చున్నాను. ఇంతలో మా అత్తయ్య గారింట్లో పనిమనిషి వచ్చింది. దాని పేరు సరోజ. అది చూసి అమ్మాయిగారు మీరు అదృష్టవంతులు అనింది. అర్థం కాలేదు ఎందుకో. హరి ఈ మూడు రోజులు నన్ను కంటికి రెప్పలా చూసుకున్నాడని చెప్పింది. ఒక్కసారి హరి అంటే నమ్మకం కుదిరింది. నాకు ఏమైయినా హరి చూసుకుంటాడు. అది ఖచ్చితంగా తెలిసింది.

ఆపై వారం శారదా వాళ్ళింటికి వెళ్ళాము. అత్తయ్య వాళ్ళు, అమ్మా వాళ్ళు, అందరు వచ్చారు. ఇంట్లోనే చేస్తున్నారు. రెండు కార్యక్రమాలు మొదటి రోజు ఉపనయనం. పొద్దున్నే వాడిని పెళ్ళి కొడుకుని చేసారు. ఆ తరువాత హోమాలు, గాయత్రీ మంత ఉపదేశము, భిక్ష జరిగాయి. పెళ్లి భోజనం పెట్టారు శారదా వాళ్ళు. అరటి ఆకులు వేశారు. పాలకూర పప్పు, దోస ఆవకాయ, టమాటోపచ్చడి, దొండకాయ వేపుడు, పులిహోర, పాయసం, ఆలు బోండా, టమాటోరసం, బాదుషా పొట్టపగిలేలా తిన్నాను. తరువాత తమలపాకులు, త్రివేణి వక్కపొడి కూడా పెట్టారు ఒక ట్రేలో.

మధ్యాహ్న భోజనాల తరువాత అందరము కూర్చొని ఉండగా చూశాను. శారదా, వాళ్ళాయన ఉపనయనము ఎంతో బాగా చేశారు. వాళ్ళిద్దరి మధ్యలో ఎవరి మాట నెగ్గింది అని కాదు. ఫంక్షన్ సవ్యంగా జరిగిందా, అంతే. శారద కూడా అన్నయ్య అంటే చాలా గౌరవంగా చూస్తుంది. తనే డాక్టర్ అయినా మర్యాదగా నడుచుకుంటుంది. ఎంతో బిజీగా ఉన్న, వంట అంతా తనే చేస్తుంది. అన్నయ్య కూడా శారదాకి ఫుల్‌గా సపోర్ట్ చేస్తారు. నాకు అర్థం అయ్యింది. హెల్ప్ అవసరము ఉన్నప్పుడు చేస్తే చాలు. లేకపోతే ఎవరి విలువ వారికి తెలియదు. ఒక రకంగా ఆధారపడి పోతారు మనుష్యులు.

మరుసటి రోజు షష్టిపూర్తి. శారదా అత్తయ్య మామయ్య వాళ్ళది. ఎంతో బాగా జరిగింది. అందరు వాళ్ళ కాళ్ళకు దండం పెట్టి ఆశీర్వాదాలు తీసుకొన్నారు. అలా చేస్తే దంపతులకు మంచిదని అత్తయ్య చెప్పారు. ఆ తరువాత శారదా వాళ్ళ మామయ్య రెండు మాటలు మాట్లాడారు. అందరు అడిగారని, సంసారం, కుటుంబం అన్నవి పెళ్లయిన కొన్నేళ్ళకి గాని తెలియవు. భార్య భర్తలకు మొదట కావాల్సింది ఒకరి మీద ఒకరికి గౌరవం. ఎవరి విలువ వారికి ఉంటుంది. ఎవరి పరిధిలో ఉండి, కావాల్సిన అప్పుడు సహాయం చేసుకొంటూ, ఒక మాట మీద ఉండడమే సంసార రహస్యం. ఒక ఇంట్లో ఎన్నో విభిన్న అభిప్రాయాలు ఉండవచ్చు. కానీ ఆ ఇంటి నుండి బయటకు వెళ్ళేది ఒకే మాట. చివరగా చెప్పేది ఏంటేంటే, కుటుంబం అంటే ఒక త్రాటి మీద ఉండి నడిచే ఒక జుట్టు లాంటిది. ఇంట్లో ఎవరి ప్రాముఖ్యత వాళ్ళకి ఉంటుంది. అలా ఉన్నప్పుడే అది కుటుంబం. నాకు నా ప్రశ్నలకి సమాధానం దొరికిందినపించింది.

నాకు పెళ్లి, దాని విలువ, నమ్మకం, భార్యభర్తల మధ్య అనురాగం, ఎవరు గొప్ప ఎవరు కాదు అన్న విషయాలు బాగా అర్థం అయ్యాయి ఈ మూడు జంటలవల్ల. ఆ తరువాత మిగిలిన ఏడు రోజులు ఎంత త్వరగా గడిచాయో తెలీయలేదు. అమెరికా వచ్చేసాము. ఇప్పుడు నేను చాల సంతోషంగా ఉన్నాను. వర్క్ నుండి ఆరింటికే ఇంటివచ్చి ముప్పయి నిమిషాలు వర్కౌట్, తరువాత హరితో సంతోషంగా గడపడము దినచర్యలు అయ్యాయి. హరి కూడా వర్క్ గురించి ఇంట్లో మాట్లాడాము మానేసాడు. నాకు సహాయం అవసరం అయితేనే సహాయం చేస్తాడు. లేకపోతే లేదు. అది ఇప్పుడు నన్ను బాధించదు.

కుటుంబం అంటే ఎవరు గొప్ప అని కాదు. ఒక వ్యక్తిగా ఉంటూ సమిష్టిగా ఎలా కలిసి ఉంటున్నాము అని ... అది అర్థం చేసుకుంటే గృహస్థాశ్రమం ప్రశాంతంగా గడుస్తుంది.

## నవరత్నధారణ ఫలితములు


1. **రవి :** 1,10,19,28 తేదీలలో జన్మించిన వారు కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్రముల వారు 'రవి' మహాదశ జరుగుచున్నవారు, సింహరాశిలో జన్మించిన వారు కెంపు కుడి చేతి అనామిక వ్రేలుకు రాగి లేక బంగారంతో చేయబడిన ఉంగరంలో ధరించిన వ్యవహార జయం, ఆయురారోగ్యములు చేకూరును. కెంపు ఎరుపురంగుగా నుండును. వీరి అదృష్ట సంఖ్య 1.
2. **చంద్ర :** 2, 11, 20, 29 తేదీలలో జన్మించిన వారు రోహిణి, హస్త, శ్రవణం నక్షత్ర ములవారు చంద్ర మహాదశ జరుగుచున్నవారు, కర్కాటకరాశి వారు కుడిచేతి తర్జనీవ్రేలుకు వెండితో చేయబడిన ముత్యం గల ఉంగరం ధరించిన దాంపత్య సుఖము కల్గి మనశ్శాంతి కల్గియుందురు. వీరి అదృష్ట సంఖ్య 2. అవివాహితులకు వివాహం జరుగును.
3. **గురుడు :** 3, 12, 21, 30 తేదీలలో జన్మించిన వారు పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర నక్షత్రముల వారు గురు మహాదశ జరుగుచున్న వారు ధనుర్మీన రాశులలో జన్మించిన వారు జాతి పుష్యరాగం కుడి చేతి తర్జనీ వ్రేలికి బంగారపు ఉంగరంలో చేతికి ధరించిన ఎడల జ్ఞానాభివృద్ధి, ఋణవిముక్తి, సంతానవృద్ధి కల్గును. వీరి అదృష్ట సంఖ్య 3.
4. **రాహువు :** 4,13,22,31 తేదీలలో జన్మించినవారు ఆర్ద్ర, శత తార, స్వాతి నక్షత్రముల వారు రాహుమహాదశ జరుగుచున్నవారు ఎడమచేతి మధ్య వ్రేలికి బంగారంతో చేయబడిన గోమేధిక ఉంగరం ధరించిన స్త్రీ మూలక లాభం, మంత్రశక్తి, సంఘ గౌరవం పొందగలరు.
5. **బుధ :** 5, 14, 23 తేదీలలో జన్మించినవారు ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్రముల వారు, బుధ మహాదశ జరుగుచున్నవారు మిథున, కన్యారాశుల వారు కుడిచేతి చిటికెన వ్రేలుకు పచ్చతో చేసిన ఉంగరం ధరించిన జ్ఞాపకశక్తి పెరుగును. దృష్టి దోషములు, తొలగును. ఉన్మాదం తగ్గును. వ్యాపారాభివృద్ధి కల్గును. వీరి అదృష్ట సంఖ్య 5.
6. **శుక్రుడు :** 6,15,24 తేదీలలో జన్మించినవారు, భరణి, పుబ్బ, పూర్వాషాఢ నక్షత్రముల వారు కుడిచేతి తర్జనీ వ్రేలుకు ప్లాటినమ్ లేదా బంగారంతో చేయబడిన వజ్రపు ఉంగరము ధరించిన ధన, ధాన్య సంపదలు కలిగి నూతనోత్సాహము కల్గును. వివాహము త్వరగా జరుగును. సంసారానుకూలత, సుఖసౌఖ్యములు కలుగును. వీరి అదృష్ట సంఖ్య 6.
7. **కేతువు :** 7, 16, 25 తేదీలలో జన్మించిన వారు అశ్విని, మఘ, మూల నక్షత్రములలో జన్మించిన వారు, కేతు మహాదశ జరుగుచున్నను వైఢూర్యమును ఎడమచేతి చిటికెనవ్రేలుకు రేడియమ్ లేదా బంగారంతో చేయించిన ఉంగర మందు ధరించిన ఏకాగ్రత, దైవచింతన, విజ్ఞానము కలుగును.
8. **శని :** 8, 17, 26 తేదీలలో జన్మించిన వారు పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర నక్షత్రముల వారు, కుంభరాశిలో జన్మించిన వారు (ఏలినాటి శని, అష్టమ శని, అర్థాష్టమ శని నడుచుచున్నవారు) ఎడమ చేతి మధ్యవ్రేలికి స్టీలు ఉంగరంతో చేయించిన నీలపు రాయి ఉంగరమును ధరించిన అపమృత్యుదోషములు, శనిదోషములు తొలగి ధనలాభం నొందెదరు.
9. **కుజ :** 9, 18, 27 తేదీలలో జన్మించినవారు మృగశిర, చిత్త, ధనిష్ఠ, నక్షత్రముల వారు, కుజమహాదశ జరుగుచున్నవారు జాతి పగడమును ఎడమచేతి అనామిక వ్రేలుకు లేదా రాగితో చేయబడిన ఉంగరమును ధరించిన ఋణబాధలు తొలగి, ధైర్యం కలిగియుందురు. వివాహము ఆలస్యంగా జరుగువారు ఈ ఉంగరమును ధరించిన త్వరగా వివాహం జరుగును.

# TIM Power
# The Attack of the Electric EEL56

Susmith Raj Chiluka



## Grand Sponsor



# Dr. Mamatha &
# Sri. Raja Ponnaganti




One day Tim was digging up rocks. When he saw a Meteorite Crash on Earth. Tim went to the crash site to check it out.

Tim found this really cool rock and he found a note and it said "This Meteor has a weapon that is really powerful. Protect it from Monsters. "Then TIM took the Meteor home.



Tim took the Meteor to his room. Tim started to wonder what the weapon was. He thought it was a Sword. Later that day another meteor crashed in the sea.





A few hours later, A monster awakened from the Meteor right in front of A Boat!




Tim Saw Electric EEL and quickly took his amulet and rushed over to the Electric EEL.




But Tim couldn't Swim! Then Something happened. He got a new power. He could turn into any Sea naimal. Tim turned into a Shark.




Tim changed the giant Eletric EEL is tail. Then it split into Seperate EELS. Tim swan away.

## Grand Sponsor




Smt.Radha & Dr. Ramkrishna Kanuri




When Tim reached his house he got a new idea. He went to the kithen and got a hamer and crushed the Meteorite.



Inside was a legendary water SWORD!



On the side were symbols. Tim deciphered the Symbols and found a legend.




It say, "A Long Time Ago A Indian King Lived in a Village Called "Korutla" (Kor-u-tla). Where the King was the Protector of the Sword. But one day a villager stole it and he sent it into space. It is said that one day a boy that will help the world, will wield it.




When tim was running he realized only after y electric bolts it will activate,.
He dedcided he would lures in the EEL into using its Lightning bolts y times.



When he ran to the Ocean he turned into a Shark, and the electric EELs did a double attack of lightning bolts.




## Grand Sponsor





Smt.Sujatha & Sri.Chinnappa Reddy Neelam

The Eels shot another two lightning bolts and hit the Sword.




Then Tim transformed into a human and deatt the deciding blow and the electric EELS were defeated.
The End...





SUPER
Forza
the attack
of the aliens
V.S
SF
E
Free
per to draw
last page

Onece opon a time... there was a kid called Forza. One time he went on a walk in the forest he fell on the and he slided on a slide and ended up in a underground lab he saw a mad sientist.



## Grand Sponsor




Dr.Madhavi & Dr.Sekharam Kotha

The sientest said "Hello Forza"

Forza didn't know who he was the sientist said "follow me" so Forza followed him he saw three sidekicks the sientist told him to "pick a sidekick". One of the were BB-8, R2-D2, and Yoda. Forza picked R2-D2. R2-D2 said "Yess sss"!



The Sientist gave Forza R2-D2 and he gave Forza a gem. He told him it was for him to super powers. Forza said "cool"! The sientest told him to eat it so Forza ate and he got super power the sientist told him "this is a secret" Forza agreid. He got lazer eyes, super blasters, and he could fly. R2-D2 was next to Forza.



So forza used his flying powers and blasted out of the underground lab but the Sientest didn't tell him how to stop so Forza got luanched into Space

he didn't know his way back but he saw a alien headqaters and he went inside it he said "cool But then he heard a "beep beep beep beep" and all the aliens started attacking.




## Grand Sponsor




Dr. Sandhya & Dr.Sree Reddy Kanuganti

Forza relizied he had lazer eyes so he used them R2-D2 didn't have any so Forza got a new power that he could send any of his powers to some else. R2-D2 said Yessss!









And they defeated all of them there super powers were gone. So they used there Rocket ships and went back to earth. The End

# How to draw R2-D2





You Finished R2-D2




You finished Yoda

BB8




You finished BB-

Super Forza Whole thing



You finished Super Forza!

And Remember if you want any more storys call 202-256-4549.

And Emeil addres is san.chilwka@gmail.com

Gold Sponsor



Smt.Satya & Sri.Prasad Kosaraju



Smt. Madhavi Pinupa &
Sri Sekhar Yenamandra

Gold Sponsor



Smt.Rajasri & Sri.Bhanuprakash Dhulipalla



Smt.Anitha &
Dr.Srinivas Nagabandi

Gold Sponsor

Dr. Janaki Narayanan

Gold Sponsor

Smt. Shilaja

&

Dr. Uday Dhandamudi

# రుద్రాక్ష

- భాస్కర్ సోమంచి

అవి 2013 వేసవికాలంరోజులు. మాఅత్తగారు, మావగారు ఇండియా నుంచి వచ్చారు పిల్లలతో గడపడానికి. నా శ్రీమతి, పిల్లలు కలసి న్యూయార్క్రోడ్ట్రిప్కి వెళ్లాలని తీర్మానించారు. మొత్తం రెండు వారాలు. షార్లెట్మరి యువర్జీనియాలో ఓ రెండురోజులు బ్రేక్. అక్కణ్ణించి మహానగరానికి మొదటిఘట్టం. ఇంకో రెండు రోజులలో ప్రయాణం. గురువారంయథావిధిగాసాయిబాబాసత్సంగానికివెళ్ళాను. ఇంటికి వస్తూ కొన్నేళ్ల క్రితం మానాన్నగారికి శివరాత్రి ముందర ఓ సాధువుతో సంభాషణ, ఆయన ఒక కాగితాన్ని ఒక పొట్లంలా కట్టటం, చేత్తో తడితే రెండు శివలింగాలు - ఒకటి నలుపు, మరొకటి స్ఫటికం- విభూతి సహితంగా ఆకాగితంపొట్లంలోకి రావడం గుర్తొచ్చింది. నాకేదైనా ఓ మిరకిల్జరిగితే ఎలా ఉంటుంది అనుకుంటూ ఇల్లు చేరాను. ఆ రాత్రి అంత రకరకాల మిరకిల్స్ ఆలోచిస్తూ నిద్రపోయాను.

శనివారం రానే వాచ్చింది. ప్రొద్దున్నే ఏడుగంటలకి ప్రయాణం. అందరూ రెడీఅయ్యారు. పిల్లలు స్నానాలు పానాలు లేకుండానే బయలుదేరారు. మనకి చెప్పబడిన ఆచార వ్యవహారాలన్నిటికి భగవదారాధన ప్రధానం. ప్రొద్దున్నే లేవగానే భూదేవికి నమస్కరించామన్నా, స్నానం చేస్తున్నప్పుడు గంగాస్నానం అనుకోమన్నా, భోజనం ముందు ఆహారం బ్రహ్మమని నమస్కరించామన్నా, వంటచేస్తున్నప్పుడు స్తోత్రాలు చదవమన్నా, ఆవంటే నైవేద్యమన్నా అన్నిటిలో నుభగవదారాధనే ప్రధానంగా నడుస్తోంది. నేను మాపిల్లలకి ఈస్మరణ గురించే చెప్తూవుంటాను. సరే, అందరురెడీగా వ్యాన్దగ్గర ఉన్నారు. నేను ఇంకా నారోజు వారి ప్రార్థనకు కూర్చున్నాను. నా నిశ్శబ్ద మంత్రస్మరణ తర్వాత బాబాపాదుకల దగ్గర ఒక రుద్రాక్ష విభూతితో నిండి కనిపించింది. ఇది నాకు ఇంతకు ముందెప్పుడూ తెలీదు. ఒక్కసారి గుండె లయతప్పింది. ఏకముఖిరుద్రాక్షలాఉంది. ఒక్కసారి నమస్కరించి జాగ్రత్తగా జేబులో పెట్టుకున్నాను. అక్కడ అందరు నాకోసం వెయిట్చేస్తున్నారు. తొందరగా షూ వేసుకుని, ఇల్లు లాక్చేసి వచ్చి డ్రైవింగ్సీట్లో కూర్చున్నాను.


పిల్లలు 'జలేరక్షతు ...." శ్లోకంతో, నా శ్రీమతి డెస్టినేషన్ని జి.పి.ఎస్. లో లోడ్చేయండంతో టకాటకా ముందుకు కదిలాను. రకరకాల సినిమాపాటలు ప్లేచేస్తూ, కబుర్లతోసాయంత్రానికి షార్లెట్ చేరాము. అక్కడ ఫ్రెండ్స్ ఇంట్లో చక్కటి ఆతిథ్యం అందుకుని మరుసటిరోజు వర్జీనియా చేరుకున్నాము. అక్కడ ఓ రెండు రోజుల పర్యటన తర్వాత పిట్స్బర్గ్ బయలుదేరాము. అక్కడ స్వామి దర్శనం తర్వాత మధ్యాహ్నం నాలుగు గంటల సమయం వెస్ట్వర్జీనియాలో ఉన్న ఇస్కాన్గుడికి బయలుదేరాము. అదికొండలలోఉంది. ఏడుగంటలకల్లా అక్కడికి చేరుకొని రాత్రి అక్కడే ఉందామని అనుకున్నాం. జి.పి.స్ ఆలా తీసుకునివెళ్తూనే ఉంది. ఎక్కడా ఓసరైనదారి దొరకలేదు. సెల్ఫోన్సిగ్నల్స్లేనేలేవు. జి.పి.స్. కూడా పదేపదే లాస్ట్సిగ్నల్ అంటోంది. ఎనిమిదికావస్తోంది. రోడ్డుపక్కన రైలింగ్లేదు. దారంతా చిమ్మచీకటి. పక్కన మాఆవిడ కత్రాటలాకూర్చుంది. పిల్లలకి ఇంకావిషయం అర్థంకావడం లేదు. మా మావగారు ధైర్యంగానే ఉన్నారు. చివర ఓ చోటరోడ్ ఎండ్ ఎండ్లా కనిపించింది. ఎదురుగా ఓనీటిగుంట, కుడిపక్కన పొదల్లా ఉన్నాయి. జి.పి.ఎస్. ముందుకు వెళ్ళమంటోంది. ఇంకచెప్పను మాఆవిడతో మనవెనక్కివెళ్ళి పోతున్నాము అని. అక్కడ యూటర్న్చేసి ముందుకు కదిలాను. ఆచీకట్లో ఎటువెళ్తున్నామో తెలీదు. ఒక చోటపక్కన ఖాళీస్థలంలాఉంది. ఒక వ్యక్తి ఓ గులాబీ పట్టుకుని ఎవరితోనో మాట్లాడుతూ ఉన్నాడు. నేను వాన్ ఆపి అతన్ని దారి అడగడానికి ప్రయత్నించాను. కానీ అతను నా మాట విన్నట్టే అతనిపనిలో ఉన్నాడు. ఇంతకీ అది ఒకస్మశానం. గట్టిగ చెబితే మాఆవిడ గుండె ఆగుతుందని ముందుకు వెళ్లి కనుక్కుందాం అంటూ వాన్ముందుకు పోనిచ్చాను.

అప్పుడు గుర్తొచ్చింది నాకు రుద్రాక్ష. చేత్తో గట్టిగా పట్టుకున్నాను. వెంటనే దూరంగా ఒక లైట్ కనపడింది. అక్కడొక గేట్దానికి ఒకసెక్యూరిటీ గార్డ్కనిపించారు. అక్కడ ఆపి దారి కనుక్కున్నాను. కొంచం ముందుకు ఈ రాళ్ల రోడ్మీద వెళ్ళమని, తర్వాత కుడివేపైకి ఒక దారి వస్తుందని, అక్కణ్ణించి లోకల్హైవేవస్తుందని చేప్పాడు. అతనికి థాంక్స్చెప్పి ముందుకు కదిలాను. ఇంకో గంట తర్వాత లోకల్హైవే దొరికింది. దారంతాచీకటి, మధ్యలో ఓచెట్టుపడి పోయి ఉంది. జాగ్రత్తగా పక్కనించి దారిచూసుకుని ముందువెళ్తూ వ్యాన్కాటోడ్డుపక్కకి జారటం, మావాళ్ళ హాహాకారాలు నేనుఎప్పుడు రుద్రాక్షపట్టుకున్నానో, మళ్ళీవ్యాన్రోడ్మీదకి గట్టిగశబ్దం చేస్తూ ఎలావచ్చిందో కలలా జరిగిపోయింది. గుండె అదిరిపడేలా కొట్టుకోవడం చాలాసేపటి వరకుతగ్గలేదు. దారిలో రెస్ట్ఏరియాలో ఎలక్ట్రిసిటీ లేదు. ఆ చీకట్లో జాగ్రత్తగ బైటపడి డ్రైవ్చేశాము. కుడిపక్కన ఒకఫ్యాక్టరీ ఏరియాలా ఉంది. ఎడమ పక్కన అవతరిలివైపు ఓనదిలా ఉంది. ఇంకోగంట డ్రైవ్నడిచింది. అప్పటికి రాత్రిపన్నెండు కావస్తోంది. పిల్లలకిభోజనంలేదు, పెద్దవాళ్ళు ఏమిమాట్లాడడంలేదు. ఓచేత్తో డ్రైవింగ్వీల్మేనేజ్చేస్తూ మళ్ళీ రుద్రాక్షనుపట్టుకున్నాను. దూరంగా ఓసైన్బోర్డు కనపడింది. కొంచం స్లోచేసి చుస్తే అది హాలిడేఇన్. ఆలోకల్హైవే నుంచి ఎగ్జిట్తీసుకుని అక్కడ రూఎసుకోవడానికి వెళ్ళాము. అక్కడిక్లర్క్చెప్పాడు అక్కడ ఏరియాలో ముందరిరోజు తూఫాన్ వచ్చిందని, చాలచెట్లుపడిపోయాయని, చాల ఏరియాలకి పవర్లేదని, వాళ్ళ హొటల్మాత్రం బ్యాక్అప్ జనరేటర్తో నడుస్తోందని. మేము ఒహయో మరియు వెస్ట్వర్జీనియా మధ్య ప్రాంతంలో డ్రైవ్చేస్తూ వచ్చామని కూడా తెలుసుకున్నాము. అక్కడ వాళ్ళ బ్రేక్ఫాస్ట్ ఏరియాలో కొన్ని చిప్స్ పాకెట్స్, బ్రెడ్ తీసుకుని ఆరోజుకి డిన్నర్ అయిందనిపించాము.

ఆతర్వాత న్యూయార్క్, నయాగరాచూసుకునిటాంపాబయలుదేరాము. నయాగరానుంచి ఓవందమైళ్ళ దూరంలో ఓమోటెల్లో ఆగాము. మర్నాడు ప్రొద్దున్నే బ్రేక్ఫాస్ట్ చేసాక మాబ్యాక్ప్యాక్ ఎక్కోడో పోయిందని తెలిసింది. అందులో మామావగారి వాళ్ళ పాస్పోర్ట్స్, నా ఆఫీస్కి సంబంధించిన సెక్యూరిటీ టోకెన్లు ఉన్నాయి. మళ్ళీ రుద్రాక్షను ఆశ్రయిస్తే అదిరాత్రి మేము డిన్నర్చేసిన చోట మర్చిపోయినట్టు తెలుసుకో గలిగాను. అక్కడి రెస్టారెంట్వాళ్ళతో మాట్లాడి మళ్లివెన్నక్కి వెళ్లి అది తెచ్చుకున్నాము.

మాఇంటికి ఇంకా ఐదుమైళ్ళ దూరానికి వచ్చాము. మావ్యాన్వెనకాల పెద్దగాశబ్దం, లైట్స్వెలగటం గమనించాను. తీరాచుస్తే అది సిటీపోలీస్కార్. జాగ్రత్తగా ఓపక్కకి ఆపాను. ఆఫీసర్వచ్చి "రిజిస్ట్రేషన్అండ్ లైసెన్స్ ప్లీజ్," అనడంతో ఆరెండూతీసి అందించాను. "మీరు యాభైస్పీడ్లిమిట్లో డబ్బై మీద వెళ్తున్నారు, తెలుసా ?" అడిగాడు ఆఫీసర్. అప్పటికి చాల అలసి ఉన్నాను. తల అవునని, కాదని అన్నట్లుగా ఊపాను. ఆయన కార్లోపలకి వెళ్లి నా డాకుమెంట్స్వేరిఫై చేసుకుని వస్తూ ఉన్నారు. ఈలోపల రుద్రాక్షను మళ్ళీఆశ్రయించాను. ఆ ఆఫీసర్కి ఎవరో ఆదేశంఇచ్చినట్లుగా నాదగ్గరికి వచ్చి, "మీకెప్పుడూ స్పీడ్రాకింగ్టికెట్లేవని ఓవార్నింగ్తో వదిలివేయాలని మీకు అనిపిస్తున్నట్లు ఉంది, కానీ రొండువందలడభైఐదు ఫైన్మరియు రెండు పాయింట్స్ ఇవ్వకతప్పదు," అంటూ టికెట్నాచేతికి అందించాడు !!

## Gold Sponsor



Dr. Mahathi & Sri Manish Reddy

## Silver Sponsor



Dr. Anala Panchumarti &
Sri Sri Ranga



Dr. Nikhila &
Sri Anil Palepu

## Gold Sponsor



Smt. Saritha & Raja Pampati

Dr. Murthy

&

Mrs. Bhavani Yalla

# Silver Sponsor



Smt.Lakshmi Chalasani &
Dr.Sunil Bandarupalli



Smt. Priyanka &
Sri. Pramod Rangeneni



Smt.Anitha &
Sri.Jagadeesh Thoutam



Smt. Laxmi &
Dr. Rao Emandi

# Silver Sponsor



Smt. Suma &
Sri. Surendar Gone



Kiran Groceries



Smt. Vasantha &
Sri. Raghuveer Sankineni

# Taaza Mart

## Silver Sponsor

Smt. Vasantha
&
Sri Kanuboddu Veera Reddy

Desi Flavors

Smt. Vasuda
&
Dr. Mahender Reddy

Smt. Srilatha
&
Dr. Srinivasa Rao Arrabelli

## Silver Sponsor

# Dr.Sreelatha
# &
# Sri.Paneendra Thirupathi

# Smt. Anu
# &
# Sri. Srinivas Reddy

# Ruchi Restaurant

# శ్రద్ధాంజలి



**డాక్టర్ రామమోహన రావు గూడపాటి గారు ఇక మనతో లేరు.** డిసెంబర్ 10, 2021 న పరంపదించారు. టాంపాబే లో రామమోహనరావుగారు తెలియని తెలుగువారు లేరు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ ఫ్లోరిడా (టాఫ్) కు ఆయన మూలస్థంభము. 1997లో మొదలుపెట్టిన దగ్గరనుంచీ ఈనాటివరకు టాఫ్ కు సేవలు అందిస్తూనే ఉన్నారు.

తెలుగువారన్నా, తెలుగుతనమన్నా, తెలుగు సంస్థలన్నా వారికి ఎంతో ఇష్టం. తెలుగు పాటలంటే మరీ ఇష్టం. "చిగురాకులలో చిలకమ్మా" లాంటి పాటలు పాడి అందరినీ రంజింపజేసేవారు.

తీరికలేని డాక్టర్ గా పనిచేస్తూనే తెలుగువారికోసం ఎంతో సమయం వెచ్చించేవారు. రిటైర్మెంట్ తీసుకుని మనవళ్ళు, మనవరాలితో గడపటం కోసం ఈమధ్యనే నార్త్ కెరొలినాలో రాలీ కి మారారు. రామమోహన రావు గారి సతీమణి భారతి గారికి, పిల్లలకు, మనవళ్ళు, మనవరాలికి మన అందరితరఫున సంతాపం వ్యక్తపరుస్తూ, భౌతికంగా ఆయన మనతో లేకపోయినా ఆయన చేసిన కృషివల్ల టాంపాబే లో తెలుగువారందరితో ఉంటారని చెప్పగలం. డాక్టర్ రామమోహన రావు గూడపాటి గారి ఆత్మకు శాంతి కలుగుగాక.

**- మీ టాంప తెలుగు సంఘం**

**Dr. Rammohan Rao Gudapati is no longer with us.** We are sad to announce his demise on 10th December, 2021.

Dr. Rammohan Rao Gudapati is a renowned personality among the Telugu community of Tampa Bay. He has been a pillar of strength for the Telugu Association of Florida (TAF) since its inception in 1997 and was unwavering in his commitment and services towards TAF.

He had a deep admiration for everything that Telugu represents, the people, the culture, the organizations. He was an even greater connoisseur of Telugu songs and was an avid singer who enterntained us with songs like "ChiguraakulaloChilakamma" and many other movie melodies.

Post retirement, he moved to Raleigh, North Carolina to spend quality time with his grandkids. Our sincere condolences to Bharathi Gudapati, Dr. Rammohan Rao's wife and their extended family. Though he isn't with us anymore, his kindness, warm wishes will always be remembered by the Tampa Bay Telugu community.

May god give sadgati to his soul.

Grand Sponsor



Smt.Janaki & Sri.Srinivas Guthikonda